క్లుప్తంగా

అక్కా..! అధికారం పీఠంపై చంద్రబాబు వద్దు

- ఆయన్ను, కూటమి అభ్యర్థులను చిత్తుగా ఓడించండి
- ఓటర్లను అభ్యర్థిస్తున్న వలంటీర్లు



గంటావూరు కాలనీలో ప్రచారం చేస్తున్న ఓ వలంటీర్

పలమనేరు: ''అక్కా! మేము మా వీధిలోని వారికి సేవ చేయాలని వలంటీర్లుగా చేరాం.. మాపై చంద్రబాబు నిమ్మగడ్డ రమేష్‌తో ఫిర్యాదు చేయించి ఎన్నికల సంఘంగా ద్వారా తీయించి వేశారు. మాసేవలు ప్రజల ఇళ్లకు అందకుండా చేశారు. పెన్షనర్లు పింఛన్ల కోసం ఎంతగా ఇబ్బంది పడ్డారో మీరూ చూశారు కదా..చంద్రబాబు వల్లే ఇదంతా.. అలాంటి వ్యక్తికి ఎట్టి పరిస్థితుల్లో అధికారం కట్టబెట్టకండి..ఆయనతోపాటు పాటు కూటమి కట్టిన పార్టీ అభ్యర్థులను చిత్తుగా ఓడించండి'' అంటూ వలంటీర్లు స్వచ్ఛందంగా ప్రచారం చేస్తున్నారు. నియోజకవర్గంలోని 1200మంది వలంటీర్లలో వెయ్యిమంది వరకూ స్వచ్ఛందంగా రాజీనామాలు చేసి వైఎస్సార్ సీపీ గెలుపు కోసం ప్రచారం చేస్తున్నారు. పలమనేరు మున్సిపాలిటీలోని గంటావూరుకు చెందిన ఓ వలంటీర్ కొన్నాళ్లుగా ఇంటింటా ప్రచారంలో చంద్రబాబును ఎండగడుతోంది. బాబును గెలిపిస్తే పింఛన్ల బటాడా ఇంటివద్దకే రావని, జన్మభూమి కమిటీలే పెత్తనం చేస్తాయని చెబుతోంది. పలువురు వలంటీర్లు రాజకీయ నాయకులతో సంబంధం లేకుండా ప్రచారాలు చేస్తుండటం ప్రజల దృష్టిని ఆకర్షిస్తోంది.

మద్యం షాపులు మూసివేయండి



మాట్లాడుతున్న చిత్తూరు అసెంబ్లీ ఆర్‌ఓ శ్రీనివాసులు

చిత్తూరు కలెక్టరేట్ : జిల్లా వ్యాప్తంగా ఈ నెల 11వ తేదీ సాయంత్రం 6 గంటలకు మద్యం షాపులు మూసివేయించాలని చిత్తూరు అసెంబ్లీ ఆర్‌ఓ శ్రీనివాసులు వెల్లడించారు. కలెక్టరేట్‌లో నోడల్ ఆఫీసర్స్, ఎక్సైజ్ శాఖ, పలు శాఖల అధికారులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి వాహనాన్నీ క్షుణ్ణంగా తనిఖీలు చేయాలని, అలాగే అనుమతులు పొందిన ప్రచార వాహనాలను కూడా నిశితంగా పరిశీలించాలన్నారు. ఆ వాహనాల్లో నగదు, మద్యం అక్రమంగా రవాణా అయ్యే అవకాశాలు ఉంటాయని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 113 మద్యం దుకాణాలను తప్పనిసరిగా మూసివేయాలన్నారు. శనివారం సాయంత్రం నుంచి ఈ నిబంధన అమలులో ఉంటుందని తెలిపారు. సరిహద్దు రాష్ట్రాల చెక్‌పోస్టుల్లో 24 గంటల నిఘా ఉండాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ముగ్గురు పోలీసులు, సమస్యాత్మక కేంద్రాల వద్ద పోలీసులతో పాటు ఐదుగురు సెంట్రల్ పోలీసు ఫోర్స్ ఉంటుందన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగితే చర్యలు కఠినంగా తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో డీఎస్పీ రాజగోపాల్‌రెడ్డి, ఏఆర్‌ఓలు అరుణ, విజయలక్ష్మి, శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు.

అధికారులు ఉత్సవ విగ్రహాలు

పెత్తనమంతా జన్మభూమి కమిటీలదే

పక్కా ఇంటి కోసం ఐదేళ్లు పోరాడిన మొగిలప్ప



పలమనేరు మండలం ఇందిరానగర్‌కు చెందిన మొగిలప్పకు ఇల్లు లేదు. కానీ ఖాళీస్థలం ఉండడంతో తనకు ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ అప్పట్లో మూడు జన్మభూమి కార్యక్రమాల్లో అర్జీలిచ్చాడు. కానీ ఎవరూ పట్టించుకోలేదు. అప్పటి హౌసింగ్ ఏఈ దాస్‌ను బ్రతిమలాడాడు. తన ప్రమేయం ఏమీ లేదని, పంచాయతీ జన్మభూమి కమిటీలు చెబితేనే మంజూరు చేస్తామని ఆయన తేల్చి చెప్పారు. జన్మభూమి కమిటీలను పలు పర్యాయాలు ప్రాధేయపడినా మొగిలప్పకు ఇల్లు మంజూరు కాలేదు. దీంతో విసిగి వేసారిన ఆయన ఇంటి కోసం అర్జీలు ఇవ్వడం మానుకున్నాడు. అయితే అతడి కల ప్రస్తుత ప్రభుత్వ పాలనలో సాకారమైంది. పక్కా ఇళ్లు మంజూరు చేయడంతో ప్రస్తుతం మోల్డింగ్ దశలో ఉంది. ఆనాడు కమిటీల పెట్టిన బాధలను కదిలిస్తే చాలు ఆయన ఆగ్రహంతో ఊగిపోతాడు.

అప్పట్లో పింఛను కోసం పోరాడి వదిలేసిన మంగమ్మ



బైరెడ్డిపల్లె మండలం కొత్తిండ్లుకు చెందిన మంగమ్మ(70) వృద్ధాప్య పింఛను కోసం కార్యాలయాల చుట్టూ తిరిగింది. జన్మభూమి సమావేశాల్లో నాలుగైదు అర్జీలిచ్చింది. అయితే కమిటీ సభ్యులనుంచి సిఫారసు రాలేదు. దీంతో వారివద్దకు వెళ్లి చాలాసార్లు బ్రతిమలాడింది. కానీ ఫలితం శూన్యం. దీంతో మంగమ్మ పింఛనుపై ఆశలు వదులుకుంది. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆమెకు వలంటీర్ ద్వారా సచివాలయంలో పింఛను పొందింది. ఇప్పుడు ప్రతినెలా పింఛను పొందుతోంది. నాడు ఆమె పింఛను కోసం పడిన కష్టాలను ఇప్పటికీ చెబుతూ ఉంటుంది.

- సిఫార్సు చేసిన వారికే అన్నింటా పెద్దపీట
- పనులను బట్టి అప్పట్లో వసూళ్ల పర్వం
- అప్పట్లో అర్హులకందని ప్రభుత్వ పథకాలు
- ప్రజలకు ఏవగింపు కలిగించిన జన్మభూమి కమిటీల తీరు

పలమనేరు: జన్మభూమి కమిటీలు- గత ప్రభుత్వ పాలనలో వ్యవస్థల్ని నిర్వీర్యం పెత్తనం చేసి పాలనలో సరికొత్త పోకడలను ఆవిష్కరించాయి. అధికారులను ఉత్సవ విగ్రహాలు చేసి, అన్నింటా కమిటీలు చెప్పిందే గత ప్రభుత్వం రాజ్యాంగం సాక్షిగా పాలనను భ్రష్టు పట్టించింది. కోర్టులు కూడా జన్మభూమి కమిటీల తీరును తప్పు పట్టాయంటే పాలన ఎంత అధ్వానంగా ఉండేదో ప్రజలకు తెలియంది కాదు. ఏ పని కావాలన్నా, పథకం అందాలన్నా జన్మభూమి కమిటీల అనుగ్రహం ఉంటేగానీ అందేవి కావు. పైగా ప్రతి పనికీ ఓ రేటు ఫిక్స్ చేసి ఈ కమిటీలు దండుకుని ప్రజలను జలగల్లా పీల్చాయని విమర్శలు మూటకట్టుకున్నాయి. రైతు రుణమాఫీ కావాలన్నా, పక్కా ఇళ్లు మంజూరు కావాలన్నా, సబ్సిడీ వేరుశనగ, ఉలవ విత్తనాలు, చివరికి రేషన్‌కార్డు కావాలన్నా జన్మభూమి కమిటీల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వచ్చేది. జన్మభూమి కమిటీల కనుసన్నల్లోనే పాలన సాగేదంటే అతిశయోక్తి కాదు. దోపిడీకి కేరాఫ్ అడ్రస్‌గా ఇవి నిలవడంతో ప్రజలు తీవ్ర ఇక్కట్ల పాలయ్యారు. ఏ గ్రామంలో చూసినా జన్మభూమి కమిటీల బాధితులు కోకొల్లలు. ఇలాంటి కమిటీలే వద్దు మహాప్రభో అని ప్రజల్లో నిరసన వ్యక్తమైనా గత ప్రభుత్వం ఏమాత్రం చలించలేదు.



టీడీపీ పాలనలో జన్మభూమి సభలో అర్జీలిచ్చేందుకు వచ్చిన అర్జీదారులు(ఫైల్)

అప్పట్లో జన్మభూమి కమిటీలు చెప్పిందే వేదం



గత ప్రభుత్వ పాలనలో కేంద్ర ప్రభుత్వం నుంచి అందే ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా రూ.2లక్షల సబ్సిడీతో ఇంటి నిర్మాణాలకు దరఖాస్తులు స్వీకరించారు. వాస్తవానికి ప్రజాసాధికార సర్వే చేసి ఇళ్లు లేనివారి జాబితా మేరకు దరఖాస్తులను పరిశీలించి మంజూరు చేయాలని ఉన్నతాధికారుల ఆదేశాలు. దీంతో హౌసింగ్ ఏఈలు, వర్క్ ఇన్‌స్పెక్టర్లు అందిన దరఖాస్తులను స్వీకరించారు. అయితే అందులో ఇళ్లు అర్హులకు మంజూరు కాలేదు. ఆయా గ్రామాలకు చెందిన పచ్చనేతలు, జేబీ కమిటీలు సిఫార్సు చేసిన టీడీపీ వారికే దక్కాయి. **–గోవిందురెడ్డి, బేరుపల్లె**

ఏం చేయాలన్నా కమిటీ మెంబర్లు చెప్పాల్సిందే!



గత ప్రభుత్వ పాలనలో పంచాయతీకి నాలుగైదు పక్కా ఇళ్లు వచ్చాయి. అయితే వాటిని పచ్చ నేతలకే ఇచ్చారు. పెత్తనమంతా జన్మభూమి కమిటీలదే. వాళ్లు ఎన్ని స్వాహా చేయాలో చేసి మిగిలినవి తమకు ఇష్టమైన వారికే ఇచ్చేవాళ్లు . లబ్ధిదారుల ఎంపిక తదితరాల్లో అధికారుల ప్రమేయం లేకుండానే సాగింది. ఫలితంగా అర్హులైన వేలాదిమంది పేదలకు పక్కా ఇళ్లు అందకుండా. ఇప్పటికీ మా పంచాయతీలో జన్మభూమి కమిటీ వాళ్లను చూస్తే జనం చీదరించుకుంటారు. **–హరిక్రిష్ణ, మాజీ సర్పంచ్, బయ్యప్పగారిపల్లె**

బయటపడ్డ బాబు బాగోతం

- నాడు 'పట్టాల్ మక్కల్ కట్చి' అధ్యక్షుడు రాందాస్ కలిసి పాలారు ప్రాజెక్టు పనులకు అడ్డు
- ఇప్పుడు అదే నాయకుడితో ఎన్నికల ప్రచారం!
- బాబూ!.. ఇదేం కుల రాజకీయం? అని ప్రశ్నిస్తున్న కుప్పం జనం

కుప్పం: చంద్రబాబు నైజం మరోమారు బయటపడింది. కుప్పంపై ఆయన ఒలకబోస్తున్నది ప్రేమ కాదని అది బూటకమని తేలింది. అప్పట్లో దివంగత నేత రాజశేఖరరెడ్డి కుప్పం ప్రజలకు శాశ్వత తాగు, సాగునీరు ఇవ్వాలనే సదుద్దేశంతో పాలారు ప్రాజెక్టు నిర్మాణానికి శ్రీకారం చుడితే వైఎస్సార్‌కు పేరు వస్తుందో అని ప్రతిపక్ష నేత చంద్రబాబు కుటిల రాజకీయాలకు తెరదీశారు. తమిళనాడు పాట్టాల్ మక్కల్ కట్చి (పీఎంకే) అధ్యక్షుడు రాందాస్‌తో కలిసి కోర్టుకు వెళ్లి ప్రాజెక్టును అడ్డుకున్నారు. అంతటితో ఆగకుండా తన నియోజక వర్గంపై కక్ష సాధింపు అంటూ పెడబొబ్బలు పెట్టాడు. అదే చంద్రబాబు ప్రస్తుత ఎన్నికల్లో కుల రాజకీయాల కోసం రాందాస్‌ను గురువారం కుప్పం తీసుకువచ్చి ప్రచారం చేయడంతో కుప్పం ప్రజలకు పాలారు ప్రాజెక్టు ఎవరు అడ్డుకుందో తేటతెల్లమైంది.

పాలారు పాపం బాబుదే...

తరచూ కరువు బారిన పడే కుప్పం జనానికి శాశ్వత తాగు,సాగునీరు ఇవ్వాలనే ఉద్దేశ్యంతో 2006లో దివంగత నేత రాజశేఖరరెడ్డి కుప్పం మండలం, గణేష్‌పురం వద్ద పాలారు ప్రాజెక్టు నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. చుట్టడమే కాదు.. 0.6 టీ ఎంసీల నీటి నిల్వ కోసం 55 కోట్ల రూపాయల బడ్జెను



కుప్పం టీడీపీ ప్రచార సభలో మాట్లాడుతున్న రాందాస్

సైతం కేటాయించారు. పనులు ప్రారంభానికి నిర్మాణ సామగ్రి, యంత్రాలు గణేష్‌పురం చేరుకుని పనులు ప్రారంభించే సమయానికి చంద్రబాబు పావులు కదిపారు. పాలారు ప్రాజెక్టు పూర్తయితే తన ప్రాభవం తగ్గిపోతుందనే సంకుచిత రాజకీయాలకు తెరలేపారు. తమిళ పార్టీ పాట్టాల్ మక్కల్ కట్చి అధ్యక్షుడు రాందాస్‌తో కలిసి కోర్టును ఆశ్రయించి నిర్మాణాలను అడ్డుకున్నారు. అప్పుడే అసెంబ్లీ సాక్షిగా వైఎస్సార్ పాలారు ప్రాజెక్టు నిర్మాణాన్ని చంద్రబాబు తమిళ నాయకులతో కలిసి అడ్డుకున్నారని ఆయన తీరును ఎండగట్టారు. అయితే చంద్రబాబు మాత్రం తనకేమీ సంబంధం లేదని, తన నియోజకవర్గంపై కక్ష సాధిస్తున్నారంటూ చిలకపలుకులు వల్లించారు. అప్పటి నుంచి పాలారు ప్రాజెక్టు ఆగిపోయేందుకు తన ప్రమేయం లేదంటూ బుకాయిస్తూ వచ్చారు. తీరా చంద్రబాబు అధికారంలోకి వచ్చాక కూడా ప్రాజెక్టు ఊసే ఎత్తకపోవడం గమనార్హం!

తమిళ పార్టీలతో కలిసి చెట్టపట్టాలు

ఎవరితో అయితే చేతులు కలిపి పాలారు ప్రాజెక్టును బాబు అడ్డుకున్నారో అదే వ్యక్తి రాందాస్‌తో కుప్పంలో ఎన్నికల ప్రచార సభ పెట్టడం చర్చకు తావిచ్చింది. ఈ ఐదేళ్ల కాలంలో సీఎం జగన్ మోహన్‌రెడ్డి కుప్పం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంతో ప్రజల్లో వైఎస్సార్ సీపీపై ఆదరణ పెరిగింది. మరోవైపు భరత్ సైతం ప్రజలతో మమేకమై స్థానికుడిగా ప్రజా సమస్యల పరిష్కారంలో చొరవ చూపుతూ తనదైన ముద్ర వేశారు. ఇవన్నీనూ తన ఓటమికి దారితీస్తున్నాయనే భయంతో చంద్రబాబు రాందాస్‌తో ప్రచారం చేయించి వన్నెకుల క్షత్రియులు ఓట్లు పొందాలని ఆపసోపాలు పడుతున్నారు. పాలారును అడ్డుకున్న ఇద్దరూ దొందూ దొందే!

బాబుకు అధికార దాహం



బాబు అధికారం కోసం ఏమైనా చేస్తాడు. కుల రాజకీయాలే కాదు. శత్రువులతో కూడా కలిసే రకం. కుప్పం ప్రజలకు తీరని నష్టం చేసిన రాందాస్‌ను తీసుకువచ్చి ప్రచారాలు చేస్తున్నాడంటే బాబు మనస్తత్వం ఏమిటో తెలుస్తోంది. బాబును కుప్పం జనం ఎవరూ నమ్మడం లేదు. బాబు మాటల్లోనే కుప్పంపై ప్రేమ చూపుతారు. చేతల్లో చేసేదేమీ ఉండదు. రైతులు రాబోవు ఎన్నికల్లో కుప్పంకు మంచి చేసే నాయకుడిని ఎన్నుకునే ఆలోచనలో పడ్డారు.
– అబ్బాస్, పాలారు, కుప్పం మండలం

బాబు నైజం బయటపడింది



మొదట్లో పాలారు ప్రాజెక్టును అడ్డుకుంది తమిళ పార్టీలు అనుకున్నాం. తీరా రాందాస్ గురువారం కుప్పం వచ్చి ప్రచారాలు చేస్తుంటే తెర వెనుక ఉన్న అసలైన నాయకుడు చంద్రబాబే అని అర్థమైంది. పాలారు పూర్తి అయింటే కుప్పానికి శాశ్వత తాగు, సాగునీరు పరిష్కారమయ్యేది. అలాంటి ప్రాజెక్టును అడ్డుకున్న రాందాస్‌తో బాబు చేతులు కలపడం దారుణం. బాబును రైతులు అస్సలు నమ్మరు. **– దయాకర్, పాలారు, కుప్పం మండలం**

కలశాలతో ఊరేగింపు



కలశాలను ఊరేగింపుగా తీసుకువస్తున్న టి.వడ్డూరు మహిళలు

పలమనేరు: మండలంలోనిటి.వడ్డూరులో ఈనెల 20న నిర్వహించనున్న గంగజాతరకు సంబంధించి చాటు కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గ్రామ మహిళలు పెద్దసంఖ్యలో అమ్మవారికి కలశాలను ఊరేగింపుగా తీసుకువచ్చి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

నేడు వైఎస్సార్ సీపీ ర్యాలీ

వి.కోట: పట్టణంలో శనివారం ఎమ్మెల్యే వెంకటేగౌడ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచార ర్యాలీని నిర్వహించనున్నట్లు సర్పంచ్ పీఎస్ లక్ష్మి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి పిఎస్ నాగరాజు శుక్రవారం విలేకరులకు తెలిపారు. మధ్యాహ్నం ఒంటి గంటకు స్థానిక వైఎస్సార్ సర్కిల్ నుంచి అంబేద్కర్ సర్కిల్ వరకు నిర్వహించే ఈ ర్యాలీని పెద్దసంఖ్యలో కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

మున్సిపాలిటీకి వీల్‌చైర్ వితరణ



మున్సిపల్ కమిషనర్‌కు వీల్‌చైర్‌ను అందజేస్తున్న దాతలు

పలమనేరు: పట్టణంలోని మున్సిపాలిటీకి వచ్చే వయో వృద్ధుల సౌకర్యార్థం స్థానిక ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ సంక్షేమ సంఘం గురువారం వీల్‌చైర్‌ను వితరణ చేసింది. కార్యక్రమంలో సంఘ నేతలు జనార్థన్, మనోహర్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.దాతలకు మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

అమరన్న ప్రచారానికి జనం వెలవెల!

- ద్వితీయశ్రేణి నేతలపై మాజీ మంత్రి మండిపాటు



రెండ్రోజుల క్రితం వీ.కోటలో మాజీమంత్రి రోడ్‌షో వెలవెలబోతున్న దృశ్యం

పలమనేరు: మనం మీటింగ్ పెట్టినా, ర్యాలీ చేసినా, ప్రచారాలకు వెళ్లినా జనం రావడం లేదు..దీనికి మీరే కారణమంటూ ద్వితీయ శ్రేణి నేతలపై మాజీ మంత్రి అమరనాథ్‌రెడ్డి మండిపడుతున్నట్టు తెలిసింది. పలమనేరుకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల ప్రచారానికి వచ్చినప్పటి నుంచి ఆ పార్టీకి గ్రాఫ్ పెరిగింది. జనం మైండ్ సెట్ మారింది. రాష్ట్రంలో మళ్లీ వైఎస్సార్‌సీపీ రావడం ఖాయమని వివిధ సర్వేల సమాచారం తెలుసుకుంటున్న జనం ఇక్కడ సైకిల్ ఓటేసినా దండగేననే అభిప్రాయానికి వచ్చేశారు. రెండ్రోజుల క్రితం వీ.కోట మండల కేంద్రంలో మాజీ మంత్రి ప్రచార ర్యాలీకి జనం కరువై వెలవెలబోవడం చూస్తే ఎన్నికల సరళి ఎలా ఉండబోతోందో చెప్పకనే చెప్పినట్టైంది. గ్రామాల్లో ప్రచారాలకు వెళితే పచ్చనేతలు, కార్యకర్తలు తప్పితే జనం రావడం లేదు. దీనిపై సమీక్షించిన మాజీ మంత్రి ద్వితీయ శ్రేణి నాయకులపై అసహనం వ్యక్తం చేసినట్టు సమాచారం. ఇప్పుడు నియోజకవర్గంలో ఇదే చర్చనీయాంశంగా మారింది.

జగనన్నపై నమ్మకం ఉంచి గెలిపించండి



ఓటర్లను అభ్యర్థిస్తున్న పావనీగౌడ



ఎన్నికల ప్రచారం చేచేస్తున్న పావనీగౌడ, గణేష్ యాదవ్

- ఆ నమ్మకమే మనందరినీ కాపాడుతుంది
- అధికారం కోసమే చంద్రబాబు బూటకపు హామీలు
- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే వెంకటేగౌడ దంపతులు

గంగవరం: మనందరి నమ్మకం జగనన్న.. నమ్ముకున్న ప్రజలకు ఎంతటి పరిస్థితులెదురైనా అండగా ఉంటారని చేతల్లో నిరూపించుకున్నారు. అదే నమ్మకంతో మరోసారి జగనన్న ప్రభుత్వానికి పట్టం కట్టేలా అందరూ ఆశీర్వదించేలా చూడాలని ఎమ్మెల్యే వెంకటేగౌడ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం మండలంలోని కల్లుపల్లె పంచాయతీ యల్లంపల్లెలో ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. కరపత్రాలతో ఓటర్లను అభ్యర్థించారు. పోలింగ్‌కు ఇక రెండు రోజులు మాత్రమే ఉందని, ప్రజలంతా కలిసి కట్టుగా మంచి చేసిన జగనన్న ప్రభుత్వాన్నే మళ్లీ ఆదరించాలని కోరారు. ఇది పేద ప్రజలకు, పెత్తందారులకు జరిగే ఎన్నికలని పేదలందరూ జగనన్న వైపు ఉంటే పెత్తందారులందరూ టీడీపీ ఉమ్మడి కూటమి వైపు ఉన్నారన్నారు. ప్రతి ఎన్నికల్లో బూటకపు హామీలతో ప్రజలను వంచించడం చంద్రబాబునాయుడు నైజమని, ఈ పర్యాయం కూడా ఎలాగైనా అధికారంలోకి రావాలని సూపర్ సిక్స్ పేరిట ప్రకటించిన హామీలు కూడా కాపీ కొట్టినవేనని అపహాస్యం చేశారు. 2014, 2019 మధ్య ఐదేళ్ల టీడీపీ పాలన ఎలా ఉందో అందరూ చూశారని, చంద్రబాబు ఇచ్చిన 600 హామీల్లో ఏ ఒక్కదానినీ ఆయన నెరవేర్చిన పాపానపోలేదని విమర్శించారు. అదే మన జగనన్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీలే కాకుండా ఇవ్వని వాటిని సైతం నెరవేర్చి ముఖ్యమంత్రి అంటే ఇలా ఉండాలని దేశమంతా మనరాష్ట్రం వైపు చూసేలా చేశారన్నారు. జగనన్న సంక్షేమ పాలన కొనసాగాలంటే 13వ తేదీ జరిగే పోలింగ్ రోజున ఫ్యాను గుర్తుపై రెండుసార్లు బటన్‌నొక్కి ఎంపీగా రెడ్డెప్పను, ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు.

భర్త గెలుపు కోసం..

మండలంలోని కీలపల్లె పంచాయతీలోని గ్రామాల్లో ఎమ్మెల్యే వెంకటేగౌడ సతీమణి పావనీగౌడ, ప్రముఖ పారిశ్రామికవేత్త గణేష్ యాదవ్ కలిసి జోరుగా ఎన్నికల ప్రచారం అవ్వా, తాతా! జగనన్న ప్రభుత్వం మీ కుటుంబానికి మంచి చేసిందని వెంకటేగౌడ భార్యగా మీ గ్రామాలకు వచ్చాను.. ఫ్యాను గుర్తుపై మళ్ళీ ఓట్లేసి గెలిపించండి.. మా ఆయన ఎప్పటికీ మీకు అండగా ఉంటారు అని ఆమె ఇంటింటా కరపత్రాలతో ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ మోహన్‌రెడ్డి, నాయకులు చంద్రప్ప, శ్రీరాములు రెడ్డి, గిరిరాజారెడ్డి, చలపతిరెడ్డి, రెడ్డెప్పరెడ్డి, పట్టాభిరామయ్య, వేణుగోపాల్‌రెడ్డి, గోపిక్రిష్ణ, హరిరెడ్డి, గంగాధర్‌నాయుడు, కీలపల్లె సర్పంచ్ రెడ్డెప్పరెడ్డి, ఎంపీటీసీ నాగేంద్రరెడ్డి, ఆనంద స్వామి, మహిళలు పాల్గొన్నారు.



పలమనేరు: మాట్లాడుతున్న సీవీ కుమార్

మళ్లీ వైఎస్సార్ సీపీ జెండా రెపరెపలాడిద్దాం

పలమనేరు: పలమనేరు నియోజకవర్గంలో ఈసారి కూడా ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ జెండాను రెపరెపలాడించాలని నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ మాజీ కో-ఆర్డినేటర్ సీవీ కుమార్ పిలుపునిచ్చారు. గంగవరం మండలం దండపల్లెలో ఆయన పార్టీ నేతలతో కలిసి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థుల గెలుపు కోసం ప్రచారం చేశారు. ప్రజలతో మాట్లాడారు. మాజీ మంత్రికి మరోసారి ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ మోహన్‌రెడ్డి, నాయకులు చంద్రన్న, చలపతిరెడ్డి, శ్రీరాములు రెడ్డి, బీరగాడు, తిమ్మేగౌడు, పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అధిక మెజార్టీతో గెలిపించండి

వి.కోట: వైఎస్సార్ సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు రెడ్డెప్ప, వెంకటేగౌడను మరోసారి అధిక మెజార్టీతో గెలిపించాలని స్థానిక మేజర్ పంచాయతీ సర్పంచ్ పీఎస్ లక్ష్మి కోరారు. శుక్రవారం పట్టణంలోని ముస్లిం మైనార్టీలను, ప్రజలను కలిసి కరపత్రాలతో అభ్యర్థించారు. ఫ్యాను గుర్తుకు ఓట్లేసి మళ్లీ జగనన్న సంక్షేమ పాలనకు పట్టం కట్టాలని అభ్యర్థించారు. వార్డ్ మెంబర్ .కుమారరాజా, పార్టీ మండల మహిళా



గెలిపించాలని అభ్యర్థిస్తున్న సర్పంచ్ లక్ష్మి

ధ్యక్షురాలు శశికళ, నాయకులు ధవనంభక్త, ముయిన్, పంచాయతీ నాయకులు, కార్యకర్తలు, మహిళానేతలు పాల్గొన్నారు.

క్లుప్తంగా

ఓటింగ్‌పై అవగాహన ర్యాలీ


ర్యాలీ చేస్తున్న మహిళలు

పులిచెర్ల(కల్లూరు): పులిచెర్ల మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో శుక్రవారం పులిచెర్లలో ఓటర్ల అవగాహన సదస్సుపై మహిళలతో ర్యాలీ నిర్వహించారు. ప్రతిఒక్కరూ తమ ఓటును వినియోగించుకోవాలన్నారు. ఏపీఎం మధుసూదన్, సీసీలు వాహిద్‌బాషా, పవన, సంఘమిత్రలు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో రాహుకాల అభిషేకం


అలంకారంలో అమ్మవారు

చౌడేపల్లె : బోయ కొండ గంగమ్మ ఆలయంలో అమ్మ వారికి శుక్రవారం భక్తిశ్రద్ధలతో రాహుకాల అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వేకువనే ఆలయాన్ని అర్చకులు శుద్ధి చేశారు. మూలమూర్తికి రాహు కాల సమయంలో అభిషేకం చేశారు. అనంతరం అమ్మవారిని విశేషంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఆలయ కమిటీ ౘైర్మన్ నాగరాజారెడ్డి, ఈఓ చంద్రమౌళి ఆధ్వర్యంలో తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. సుమారు 3వేల మంది భక్తులకు అన్న ప్రసాదాలను వితరణ చేశారు.

దరఖాస్తు చేసుకోండి

పుంగనూరు: పట్టణంలోని గిరిజన సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, హాస్టల్‌లో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ మేరి మార్గెట్ తెలిపారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ ఇంగ్లిష్ మీడియంలో 3వ తరగతికి 40 సీట్లకుగాను ఎస్టీలకు 32, ఎస్సీలకు 5, బీసీలకు 2, ఓసీలకు 1 కేటాయించినట్లు పేర్కొన్నారు. అలాగే 4వ తరగతి నుంచి 9వ తరగతి వరకు బ్యాక్‌లాగ్ సీట్లను ఎస్టీలకు ఇవ్వనున్నట్లు చెప్పారు. మరిన్ని వివరాలకు 9177216561 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

పల్లె ముంగిట కార్పొరేట్ వైద్యం

– రాష్ట్ర ప్రభుత్వ వైద్య సలహాదారు డాక్టర్ వాసుదేవరెడ్డి


డాక్టర్ వాసుదేవరెడ్డి

బంగారుపాళెం: గ్రామాలకు కార్పొరేట్ వైద్యసేవలను తీసుకొచ్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని రాష్ట్ర ప్రభుత్వ వైద్య సలహాదారు ఎన్‌ఆర్‌ఐ డాక్టర్ వాసుదేవరెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ జగనన్న విద్య, వైద్యరంగాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చారన్నారు. దేశంలో ఏరాష్ట్రంలో లేని విధంగా రాష్ట్రంలో గ్రామీణ ప్రజల ఆరోగ్యానికి భరోసా కల్పించారన్నారు. కరోనా కష్టకాలంలో రాష్ట్రంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు అండగా నిలిచి మెరుగైన వైద్యసేవలు అందించారని గుర్తు చేశారు. సంక్షేమ పథకాలు కొనసాగడానికి మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని సీఎంగా గెలిపించుకోవాలని కోరారు.

మారెమ్మకు ప్రత్యేక అలంకరణ



పుంగనూరు: పట్టణంలోని విరూపాక్షి మారెమ్మకు శుక్రవారం రాహుకాల పూజలు నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేకంగా నవధాన్యాలతో అలంకరించి, పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై, అమ్మవారికి చలిపిండి, నెయ్యిదీపాలు వెలిగించారు. నిమ్మకాయలు, వేపాకు, గుమ్మడికాయలు పెట్టి పూజలు చేశారు.

ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలి


ఉప్పాంకలో వైద్యపరీక్షలు చేస్తున్న డాక్టర్ మోహన్‌వేలు


దిగువ తడకరలో డాక్టర్ ప్రియాంక

తవణంపల్లె: గ్రామాల్లో ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని తవణంపల్లె మండల వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక తెలిపారు. శుక్రవారం దిగువ తడకర, ఉప్పాంక గ్రామాల్లో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. దిగువ తడకరలో డాక్టర్ ప్రియాంక, ఉప్పాంకలో డాక్టర్ మోహన్‌వేలు రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా అవసరమైన వారికి మందులు అందజేశారు.

అనంతపురం డీఐజీతో ఎస్పీ మణికంఠ భేటీ

చిత్తూరు అర్బన్: అనంతపురం రేంజ్ డీఐజీగా బాధ్యతలు తీసుకున్న షేముషీ బాజపాయి శుక్రవారం చిత్తూరు నగరంలోని పోలీసుల అతిథి గృహంలో జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు భేటీ అయ్యారు. ఎన్నికలకు సంబంధించి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, శాంతి భద్రతల పర్యవేక్షణ అంశాలపై చర్చించారు.

వామ్మో..ఆ కమిటీలు మాకొద్దు

- గత ప్రభుత్వంలో జన్మభూమి కమిటీలదే పెత్తనం
- పథకాల్లో కమిటీల జోక్యం
- ఓటు వేయలేదని పథకాల్లో కోతలు
- కమిటీపై ప్రజల ఆగ్రహం
- సచివాలయ వ్యవస్థ మేలంటున్న ప్రజలు



కాణిపాకం: గత ప్రభుత్వంలో జన్మభూమి కమిటీల పెత్తనం రాజ్యమేలింది. అన్నింటా పచ్చ కమిటీలదే పైచేయిగా నిలిచింది. పసుపు పథకాలన్నీ పచ్చనేతలకే కట్టబెట్టుకున్నారు. పేదల కడుపు కొట్టించారు. టీడీపీకి ఓటు వేయలేదని ప్రజలపై దౌర్జన్యం చేశారు. అడ్డంగా అర్హుల పింఛన్లను తొలగించారు. అక్రమాలకు తెరలేపారు. ఇలా కమిటీ సభ్యులు మానవత్వం మరిచి రాక్షసుల్లా ప్రవర్తించారు. ఇలాంటి పాలన మళ్లీ మాకొద్దని..సచివాలయ వ్యవస్థ ముద్దని ప్రజలు అంటున్నారు.

2014 తర్వాత...

2014లో టీడీపీ అధికారంలోకి వచ్చింది. చంద్రబాబు మాయమాటలు చెప్పి..ఐదేళ్ల పాలన చేశాడు. ఈ పాలనలో ప్రధానంగా అధికారుల పవర్‌ను పీకేశారు. జన్మభూమి కమిటీలను ఏర్పాటు చేసి అధికార పెత్తనాన్ని వారి చేతికి అప్పగించారు. ఏ పథకం వచ్చినా అది కేవలం తమ్ముళ్లకు మాత్రమే పరిమితం చేసుకున్నారు. పింఛన్ల మంజూరు కావాలంటే జన్మభూమి కమిటీలు లేకుండా వచ్చేవి కావు. రేషన్‌కార్డు కోసం జన్మభూమి కమిటీ సంతకాలు ఉండాల్సిందే. దీనిపై అధికారులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు ఉండేవికావు.

- పూతలపట్టు మండలంలోని తమ్ముళ్ల అక్రమాలకు పాల్పడ్డారు. జన్మభూమి కమిటీ సాకుచూపి గతంలో పక్కా ఇళ్లు మంజూరైనా..మళ్లీ వాటి ఐడీని తొలగించి నూతనంగా పక్కా ఇళ్లకు మంజూరు చేయించారు. ఇందుకు జన్మభూమి కమిటీలు అప్పట్లో రూ. 10 వేల నుంచి రూ.20 వేల వరకు వసూళ్లు చేసేవాళ్లు. దీనిపై అప్పట్లో అధికారులకు ఫిర్యాదు వెళ్లినా పట్టించుకోలేదు. అధికారులను బెదిరించి వారి గుప్పిట్లో పెట్టుకున్నారు.
- అలాగే ఐరాల మండలంలో అడ్డంగా 32 మంది వరకు పింఛన్లను తొలగించారు. దీంతో పింఛన్‌దారులు రోడ్డెక్కారు. ధర్నా చేశారు.అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేసినా ఏమాత్రం పట్టించుకోలేదు. జన్మభూమి కమిటీ సభ్యుల కాళ్లావేళ్లా పడాల్సిన దుస్థితి ఏర్పడింది.
- బంగారుపాళ్యం మండలంలో రేషన్ కార్డు మంజూరు కేవలం టీడీపీ సానుభూతి పరులకే వచ్చాయి. సామాన్య జనం రేషన్‌కార్డుకు దరఖాస్తు చేసుకుంటే సవాలక్ష ఆంక్షలు పెట్టారు. దీంతో సామాన్య జనం రేషన్ కార్డు తీసుకోవాలంటే అవస్థలు పడిపోయారు. కార్యాలయం చుట్టూ తిరిగిన అధికారులు పట్టించుకోలేకపోయారు.

2019 తర్వాత పారదర్శకతే...

ఈ ప్రభుత్వం అధికారులకు పవర్ ఇచ్చింది. పార్టీలకు అతీతంగా పనిచేసింది. ఈసందర్భంగా ఇంటింటా సర్వే చేసి ప్రభుత్వ పథకాలు అర్హులకు వర్తించేలా చేసింది. సచివాలయాల ద్వారా పారదర్శక పాలనను అందించింది. పింఛన్ కోసం ఇంటి నుంచే దరఖాస్తు చేసుకుంటే నిర్ణీత వ్యవధిలో పింఛన్లను మంజూరు చేసింది. ఇదే తరహాలోనే రేషన్‌కార్డు మంజూరును సులభతరం చేసింది. ఎవరి ప్రమేయం లేకుండా కార్డును వలంటీర్ల ద్వారా ఇంటికే చేర్చేలా చర్యలు తీసుకుంది. పారదర్శకపాలనకే ప్రజలు జైకొడుతున్నారు.

జన్మభూమి కమిటీలు శాపం..



ఒంటరి మహిళ పింఛన్ కావాలని అధికారులకు మొరపెట్టుకున్నా, జన్మభూమి సభలో అర్జీలు ఇచ్చినా ఫలితం లేకుండా పోయింది. జన్మభూమి కమిటీ సభ్యులు అడ్డు చెబుతున్నారని చెప్పారు. ప్రభుత్వ పథకాల్లోనూ రాజకీయం చేస్తున్న జన్మభూమి కమిటీలు శాపంగా మారాయి. కానీ ప్రస్తుతం ప్రభుత్వంలో పింఛన్‌ను నాకు అధికారులు మంజూరు చేశారు. మంచి చేసే ప్రభుత్వానికి ఎప్పుడు మా మద్దతు ఉంటుంది. – రత్నమ్మ, ఐరాల

బాబుతో పడలేం..



చంద్రబాబునాయుడు పాలనలో ఇంటి పట్టా కోసం ఐదేళ్లు తిరిగేనా జన్మభూమి కమిటీ వాళ్లు చేయలేదు. జన్మభూమి చేతిలో అధికారం ఉందని వాళ్ల ఇష్టానుసారంగా వ్యవహరించారు. ప్రజలను బెదిరించారు. వారి అనుకూలంగా మలుచుకోవాలని ప్రయత్నించారు. మళ్లీ ఇప్పుడు మాయమాటలు చెబుతున్నారు. వాళ్లు వస్తే కచ్చితంగా రాక్షస పాలను చూడాల్సి వస్తోంది. వాళ్ల పాలన వద్దు. ఇప్పుడున్న ప్రభుత్వమే మళ్లీ రావాలి. – హైమావతి, దిగువమోదలపల్లి

జీవితంలో మరిచిపోలేను..



ఈ ప్రభుత్వం చేసిన మేలు నేను జీవితంలో మరిచిపోలేను. జన్మభూమి కమిటీ నాకు పింఛన్ రాకుండా చేసింది. ఈ ప్రభుత్వం వచ్చింది. వలంటీర్ల ద్వారా నాకు పింఛన్ అందజేశారు. మళ్లీ గత ప్రభుత్వం వస్తే జన్మభూమి కమిటీలను పట్టపగ్గాలుండవు. వలంటీర్ల వ్యవస్థే మళ్లీ రావాలి – నాగభూషణం, ఆకనంబట్టు

ఇప్పుడు అర్హులందరికీ పింఛన్..



అప్పుడు జన్మభూమి కమిటోళ్లు చెప్పినోళ్లకే పింఛన్ వచ్చేది. ఈ ప్రభుత్వంలో ఇప్పుడు అలాంటి బాధలులేవు. ఈ ప్రభుత్వంలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ పింఛన్లు ఇస్తున్నారు. జన్మభూమి కమిటీలు లాగా కక్షసాధింపులేదు. వలంటీర్లు ఇంటి వద్దకే వచ్చి తలుపు తట్టి పింఛను డబ్బులు చేతిలోపెట్టి పోతున్నారు. ఈ ప్రభుత్వం మళ్లీ రావాలి. – చెంగల్రాయులు, వేపనపల్లి

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించండి..


పుంగనూరులో అలీమ్‌బాషా ప్రచారం


పుంగనూరులో నాగమణి, జగదీష్, గణేష్


పుంగనూరులో రహత్‌జాన్, ముబినా, హైదర్‌అలి


పుంగనూరులో ఫక్రుద్దీన్‌షరీఫ్


పాపిరెడ్డిగారిపల్లెలో అనూషారెడ్డి ప్రచారం


పుంగనూరులో నూర్‌బాబా, ఇనయతుల్లాషరీఫ్

పుంగనూరు: పట్టణంలోని రాగానిపల్లెరోడ్డు, బిలాల్ మసీదువీధిలో మున్సిపల్ ౘైర్మన్ అలీమ్‌బాషా ప్రచారం చేశారు. అలాగే సీమ జిల్లాల మైనార్టీ సెల్ ఇన్‌చార్జ్ ఫక్రుద్దీన్‌షరీఫ్, ఎంబీటీ రోడ్డు, ఎన్ఎస్.పేట, కుమ్మరవీధిలో ఈవీఎంలపై అవగాహన కల్పించారు. దళిత సంఘ నాయకులు శంకరప్ప, ఎస్సీ,ఎస్టీ మానటరింగ్ కమిటీ సభ్యుడు రాజు ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు బాలసుబ్రమణ్యం, కౌన్సిలర్ కాళిదాసు కలిసి ఈవీఎంలపై అవగాహన కల్పించారు. పీఆర్ఆర్ వారియర్స్ డాక్టర్లు శరణ్, శివ, బలిజ సంఘ నాయకులు కొండవీటి నాగమణి, కౌన్సిలర్ గంగులమ్మ, నానబాల గణేష్, మణి, రాయల జగదీష్, త్యాగరాజు, గోపి, రవి, సాగర్, మాగాండ్లపల్లి ప్రభాకర్ ప్రచారం చేశారు. ఎంబీటీ రోడ్డులో ముస్లిం నాయకురాలు రహత్‌జాన్, ముబినా, హైదర్‌అలి. షాతాజ్, అయిషా, జరీన్‌తాజ్ ఇంటింటా ప్రచారం చేశారు. కరపత్రాలు ఇచ్చి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ అభ్యర్థి వెంకటమిథున్‌రెడ్డిని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.

పులిచెర్లలో అనూషారెడ్డి..

పులిచెర్ల(కల్లూరు): గడ్డంవారిపల్లె పంచాయతీ పాపిరెడ్డిగారిపల్లెలో శుక్రవారం వైఎస్సార్‌సీపీ గెలుపు కోసం వైఎస్సార్‌సీపీ నాయకురాలు అనూషారెడ్డి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. రాబోవు ఎన్నికల్లో పుంగనూ రు ఎమ్మెల్యేగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని, రాజంపే ట ఎంపీగా మిథున్ రెడ్డిని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అ త్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. నేతలు రెడ్డీశ్వరరెడ్డి, విజయభాస్కరరెడ్డి, భాస్కరెడ్డి, లోకేశ్వరరెడ్డి, రాజేష్, మధు పాల్గొన్నారు.

పుంగనూరులో దర్గాపీఠాధిపతి..

ముస్లింలు అందరు ఐకమత్యంతో వైఎస్సార్‌సీపీకీ ఓటు వేయాలని రాయలసీమ దర్గాపీఠాధిపతి కెఎస్ఎస్.నూర్‌బాబా పిలుపునిచ్చారు. ఆయన కుమ్మరవీధి, రాతిమసీదు వీధుల్లో ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ అభ్యర్థి మిథున్‌రెడ్డి తరపున ప్రచారం చేశారు. ఈ సందర్భంగా నూర్‌బాబా ముస్లింలతో సమావేశమయ్యారు. సున్నిఅంజుమన్ కమిటీ అధ్యక్షుడు ఇనాయతుల్లాషరీఫ్, హజ్ కమిటీ డైరెక్టర్ ఖాదర్, నయాజ్, ముస్లిం నేతలు అస్లాంమురాధి, యూసఫ్, ఇర్ఫాన్, అంజాద్, బాబా, ఖాజా, గౌస్‌ఫీర్, ఇలియాజ్, భక్షు పాల్గొన్నారు.

ఎన్నికలకు సర్వం సిద్ధం

- 265 పోలింగ్ కేంద్రాలు
- సమస్యాత్మక కేంద్రాలు 100
- పోలింగ్ ప్రక్రియ వెబ్‌కాస్టింగ్‌తో
- ఆర్వో మధుసూదన్‌రెడ్డి


ఆర్వో మధుసూదన్‌రెడ్డి

పుంగనూరు: పుంగనూరు నియోజకవర్గంలో పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేస్తున్నట్లు ఆర్వో మధుసూదన్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ 265 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో పీఓ, ఏపీఓ, ఓపీఓలతో కలిపి ఆరుగురిని నియమించామన్నారు. అదనంగా సిబ్బందిని రిజర్వులో ఉంచుతామని తెలిపారు. అలాగే 28 రూట్లు, 8 సెక్టార్ రూట్లు ఏర్పాటు చేశామని చెప్పారు. పోలింగ్ కేంద్రాల్లో వసతులు పకడ్బందీగా ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. అలాగే స్థానిక శుభారాం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ఏర్పాటు చేశామన్నారు. అక్కడి నుంచి సిబ్బందిని పోలింగ్ కేంద్రాలకు తరలిస్తామన్నారు. పోలింగ్ ముగిసిన వెంటనే ఈవీఎంలను చిత్తూరులోని ఎస్వీసెట్ కళాశాలకు తరలిస్తామని తెలిపారు. నియోజకవర్గంలో 100 సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించినట్లు ఆర్వో తెలిపారు.

ప్రతి పోలింగ్ కేంద్రంలోనూ వెబ్‌కాస్టింగ్‌తో ప్రక్రియ నమోదు చేస్తామన్నారు. అలాగే 150 వీడియో గ్రాఫర్లను నియమించామన్నారు. శాంతి భద్రతలకు ఓటింగ్ ప్రక్రియకు ఎలాంటి విఘాతం కలిగించినా కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అన్ని పార్టీలు పోలింగ్ నిర్వహణకు సహకరించాలని కోరారు.

మద్యం షాపులు మూసేయండి


సమావేశంలో మాట్లాడుతున్న చిత్తూరు అసెంబ్లీ ఆర్‌ఓ శ్రీనివాసులు

చిత్తూరు కలెక్టరేట్ : జిల్లా వ్యాప్తంగా ఈ నెల 11వ తేదీ సాయంత్రం 6 గంటలకు మద్యం షాపులు మూసివేయించాలని చిత్తూరు అసెంబ్లీ ఆర్‌ఓ శ్రీనివాసులు వెల్లడించారు. కలెక్టరేట్‌లో నోడల్ ఆఫీసర్స్, ఎక్సైజ్ శాఖ, పలు శాఖల అధికారులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టాలన్నారు. అనుమతులు పొందిన ప్రచార వాహనాలను తనిఖీ చేయాలన్నారు. ఆ వాహనాల్లో నగదు, మద్యం అక్రమంగా రవాణా అయ్యే అవకాశాలు ఉంటాయని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 113 మద్యం దుకాణాలను తప్పనిసరిగా మూసివేయాలన్నారు. శనివారం సాయంత్రం నుంచి ఈ నిబంధన అమలులో ఉంటుందని తెలిపారు. సరిహద్దు రాష్ట్రాల చెక్‌పోస్టుల్లో 24 గంటల నిఘా ఉండాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ముగ్గురు పోలీసులు, సమస్యాత్మక కేంద్రాల వద్ద పోలీసులతోపాటు ఐదుగురు సెంట్రల్ పోలీసు ఫోర్స్ ఉంటుందన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగితే చర్యలు కఠినంగా తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో డీఎస్పీ రాజగోపాల్‌రెడ్డి, ఏఆర్‌ఓలు అరుణ, విజయలక్ష్మి, శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు.

జగనన్నను మళ్లీ ఆశీర్వదించండి


గ్రామస్తులతో మాట్లాడుతున్న డాక్టర్ సునీల్‌కుమార్

- ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్

పూతలపట్టు: ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీ అభ్యర్థిగా రెడ్డెప్పను గెలిపించి జగనన్నను మళ్లీ సీఎంగా ఆశీర్వదిస్తామని ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్ తెలిపారు. శుక్రవారం బైటపల్లి పంచాయతీ పరిధిలో ఆయన ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్లను అభ్యర్థించారు. ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రం ఇవ్వని విధంగా జగనన్న పింఛన్ ఇస్తున్నారని తెలిపారు. సంక్షేమం, అభివృద్ధి కొనసాగాలంటే మళ్లీ జగనన్నను సీఎం చేసుకోవాలని కోరారు. వైఎస్సార్‌సీపీ పెనుగొండ పరిశీలకులు బాబురెడ్డి, పార్టీ కన్వీనర్ శ్రీకాంత్‌రెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ సుధాకర్‌రెడ్డి, సర్పంచ్ సంఘ అధ్యక్షుడు జయచంద్రారెడ్డి, వైస్ ఎంపీపీ ద్వారకనాథరెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు దేవిక, సింగిల్ విండో అధ్యక్షుడు దొరస్వామిరెడ్డి, ఎంపీటీసీ సిద్ధారెడ్డి, సర్పంచ్ రామతులసి, నేతలు జగదీశ్వర్‌రెడ్డి, రాజారత్నంరెడ్డి, అమర్నాథరెడ్డి, మణి, షణ్ముగం, బాలాజి, మండల యువత అధ్యక్షుడు నవీన్‌రెడ్డి పాల్గొన్నారు,

ఫ్యాన్ గుర్తుకు ఓటేసి గెలిపించండి


లింగాలపురంలో నేతల ప్రచారం


ఐరాల: ప్రచారంలో నేతలు


మొగిలి వెంకటగిరిలో నేతల ప్రచారం

పూతలపట్టు: ఫ్యాన్ గుర్తుకు ఓటేసి వైఎస్సార్‌సీపీ పూతలపట్టు ఎమ్మెల్యే అభ్యర్థిగా సునీల్‌కుమార్‌ను, చిత్తూరు ఎంపీ అభ్యర్థిగా రెడ్డెప్పను ఫ్యాన్ గుర్తుపై ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆ పార్టీ నేతలు లింగాలపురం గ్రామంలో ప్రచారం చేశారు. మండల సచివాలయాల కన్వీనర్ సుధాకర్‌రెడ్డి, సర్పంచ్ ప్రవీణ్, నేతలు నిరంజన్‌రెడ్డి, తిమ్మారెడ్డి, లోకనాథరెడ్డి, శ్రీనివాసులరెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, ప్రసన్నకుమార్‌రెడ్డి, మహేంద్ర, నరసింహరెడ్డి, రాజమ్మ, కీర్తి పాల్గొన్నారు.

ఎం.పైపల్లె, ఎర్రేపల్లె పంచాయతీల్లో

ఐరాల: మే 13న జరగనున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ చిత్తూరు ఎంపీ అభ్యర్థి రెడ్డెప్ప, పూతలపట్టు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్‌ను ఫ్యాన్ గుర్తుపై ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఎం.పైపల్లె, ఎర్రేపల్లె పంచాయతీల్లో ఆపార్టీ నేతలు ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో మండల అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రోజా, నేతలు సురేంద్రనాథ్‌రెడ్డి, మునస్వామిరెడ్డి, రంగారెడ్డి, ఉమామహేశ్వర్‌రెడ్డి, ఆదినారాయణరెడ్డి, బెనర్జీరెడ్డి, రవీంద్రారెడ్డి, ధనంజయరెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, సుధాకర్ పాల్గొన్నారు.

బంగారుపాళెంలో..

బంగారుపాళెం: ఫ్యాన్ గుర్తుపై ఓటేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆ పార్టీ నేతలు మొగిలివెంకటగిరి, దళితవాడ, ఆండారెడ్డిపల్లెలో ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి తులసీరామకృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ శిరీష్‌రెడ్డి, సర్పంచ్ దీప్తిరెడ్డి పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీకే మైనారిటీల మద్దతు


సమావేశంలో మాట్లాడుతున్న ముస్లిం నేతలు

సదుం: ముస్లిం మైనారిటీలు వైఎస్సార్‌సీపీకి మద్దతు పలకాలని మండలంలోని జాంద్రపేట ముస్లిం మైనారిటీ జమాత్ పెద్దలు, యూత్ సభ్యులు కోరారు. శుక్రవారం వారు మాట్లాడుతూ దివంగత నేత వైఎస్సార్ మైనారిటీలకు కల్పించిన 4 శాతం రిజర్వేషన్‌తో రాష్ట్రంలో లక్షలాది కుటుంబాలకు మేలు చేకూరిందన్నారు. ప్రస్తుతం ఆ రిజర్వేషన్లను తొలగిస్తామని కేంద్ర ప్రభుత్వ పెద్దలు ప్రకటిస్తున్నారని చెప్పారన్నారు. రిజర్వేషన్లు తొలగిస్తే మైనారిటీలకు నష్టం చేకూరుతుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రిజర్వేషన్లను కొనసాగించేందుకు ఎంతైనా పోరాడుతామని ప్రకటించారన్నారు. కావున వైఎస్సార్‌సీపీకి మద్దతు పలకాలని కోరారు. కూటమిలో సభ్యులైన బీజేపీ, టీడీపీ, జనసేన అభ్యర్థులకు ఎక్కడా మద్దతు పలకరాదని చెప్పారు. ముస్లింల అభ్యున్నతి కోసం ఈనెల 13న జరిగే ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ అభ్యర్థి మిథున్ రెడ్డికి ఓటు వేయాలని చెప్పారు. ఇందాద్ బాషా, అల్లాఉద్దీన్, జహీర్ సాబ్, ఇమ్రాన్, ఎంఎం బాషా, మౌలా, సయ్యద్, బషీర్, అన్వర్, సలీం పాల్గొన్నారు.

బయటపడ్డ బాబు బాగోతం

- నాడు 'పట్టాల్ మక్కల్ కట్చి' అధ్యక్షుడు రాందాస్ కలిసి పాలారు ప్రాజెక్టు పనులకు అడ్డు
- ఇప్పుడు అదే నాయకుడితో ఎన్నికల ప్రచారం!
- బాబూ!.. ఇదేం కుల రాజకీయంమని ప్రశ్నిస్తున్న కుప్పం జనం


కుప్పం టీడీపీ ప్రచార సభలో మాట్లాడుతున్న రాందాస్

కుప్పం: చంద్రబాబు నైజం మరోమారు బయటపడింది. కుప్పంపై ఆయన ఒలకబోస్తున్నది ప్రేమ కాదని అది బూటకమని తేలింది. అప్పట్లో దివంగత నేత రాజశేఖరరెడ్డి కుప్పం ప్రజలకు శాశ్వత తాగు, సాగు నీరు ఇవ్వాలనే సదుద్దేశంతో పాలారు ప్రాజెక్టు నిర్మాణానికి శ్రీకారం చుడితే వైఎస్సార్‌కు పేరు వస్తుందో అని ప్రతిపక్ష నేత చంద్రబాబు కుటిల రాజకీయాలకు తెరదీశారు. తమిళనాడు పాట్టాల్ మక్కల్ కట్చి (పీఎంకే) అధ్యక్షుడు రాందాస్‌తో కలిసి కోర్టుకు వెళ్లి ప్రాజెక్టును అడ్డుకున్నారు. అంతటితో ఆగకుండా తన నియోజక వర్గంపై కక్ష సాధింపు అంటూ పెడబొబ్బలు పెట్టాడు. అదే చంద్రబాబు ప్రస్తుత ఎన్నికల్లో కుల రాజకీయాల కోసం రాందాస్‌ను గురువారం కుప్పం తీసుకువ చ్చి ప్రచారం చేయడంతో కుప్పం ప్రజలకు పాలా రు ప్రాజెక్టు ఎవరు అడ్డుకుందో తేటతెల్లమైంది.

పాలారు పాపం బాబుదే...

తరచూ కరువు బారిన పడే కుప్పం జనానికి శాశ్వత తాగు,సాగునీరు ఇవ్వాలనే ఉద్దేశ్యంతో 2006లో దివంగత నేత రాజశేఖరరెడ్డి కుప్పం మండలం, గణేష్‌పురం వద్ద పాలారు ప్రాజెక్టు నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. చుట్టడమే కాదు.. 0.6 టీ ఎంసీల నీటి నిల్వ కోసం 55 కోట్ల రూపాయల బడ్జెను సైతం కేటాయించారు. పనులు ప్రారంభానికి నిర్మాణ సామగ్రి, యంత్రాలు గణేష్‌పురం చేరుకుని పనులు ప్రారంభించే సమయానికి చంద్రబాబు పావులు కదిపారు. పాలారు ప్రాజెక్టు పూర్తయితే తన ప్రాభవం తగ్గిపోతుందనే సంకుచిత రాజకీయాలకు తెరలేపారు. తమిళ పార్టీ పాట్టాల్ మక్కల్ కట్చి అధ్యక్షుడు రాందాస్‌తో కలిసి కోర్టును ఆశ్రయించి నిర్మాణాలను అడ్డుకున్నారు. అప్పుడే అసెంబ్లీ సాక్షిగా వైఎస్సార్ పాలారు ప్రాజెక్టు నిర్మాణాన్ని చంద్రబాబు తమిళ నాయకులతో కలిసి అడ్డుకున్నారని ఆయన తీరును ఎండగట్టారు. అయితే చంద్రబాబు మాత్రం తనకేమీ సంబంధం లేదని, తన నియోజకవర్గంపై కక్ష సాధిస్తున్నారంటూ చిలక పలుకులు వల్లించారు. అప్పటి నుంచి పాలారు ప్రాజెక్టు ఆగిపోయేందుకు తన ప్రమేయం లేదంటూ బుకాయిస్తూ వచ్చారు. తీరా చంద్రబాబు అధికారంలోకి వచ్చాక కూడా ప్రాజెక్టు ఊసే ఎత్తకపోవడం గమనార్హం!

తమిళ పార్టీలతో కలిసి చెట్టపట్టాలు

ఎవరితో అయితే చేతులు కలిపి పాలారు ప్రాజెక్టును బాబు అడ్డుకున్నారో అదే వ్యక్తి రాందాస్‌తో కుప్పంలో ఎన్నికల ప్రచార సభ పెట్టడం చర్చకు తావిచ్చింది. ఈ ఐదేళ్ల కాలంలో సీఎం జగన్ మోహన్‌రెడ్డి కుప్పం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంతో ప్రజల్లో వైఎస్సార్ సీపీపై ఆదరణ పెరిగింది. మరోవైపు భరత్ సైతం ప్రజలతో మమేకమై స్థానికుడిగా ప్రజా సమస్యల పరిష్కారంలో చొరవ చూపుతూ తనదైన ముద్ర వేశారు. ఇవన్నీనూ తన ఓటమికి దారితీస్తున్నాయనే భయంతో చంద్రబాబు రాందాస్‌తో ప్రచారం చేయించి వన్నెకుల క్షత్రియులు ఓట్లు పొందాలని ఆపసోపాలు పడుతున్నారు. పాలారును అడ్డుకున్న ఇద్దరూ దొందూ దొందే!

బాబుకు అధికారమే సర్వస్వం

బాబు అధికారం కోసం ఏమైనా చేస్తాడు. కుల రాజకీయాలే కాదు. శత్రువులతో కూడా కలిసే రకం. కుప్పం ప్రజలకు తీరని నష్టం చేసిన రాందాస్‌ను తీసుకువచ్చి ప్రచారాలు చేస్తున్నాడంటే బాబు మనస్తత్వం ఏమిటో తెలుస్తోంది. బాబును కుప్పం జనం ఎవరూ నమ్మడం లేదు. బాబు మాటల్లోనే కుప్పంపై ప్రేమ చూపుతారు. చేతల్లో చేసేదేమీ ఉండదు. రైతులు రాబోవు ఎన్నికల్లో కుప్పంకు మంచి చేసే నాయకుడిని ఎన్నుకునే ఆలోచనలో పడ్డారు. – అబ్బాస్, పాలారు, కుప్పం మండలం